
*రైలు ప్రయాణంలో ఎవరెవర్నో కలియడం, విడిపోవడం ఒక వింత అనుభూతి. కాని అందు లోనే కరుణ, మానవత్వం వగైరావగైరాలు పెల్లుబుకుతాయి. ఆ పరిచయాల పరిధులెంతవరకు?*

**దూరంగా ఎక్కడినుంచో బ్యాండుమేళం వినపడసాగింది.**

అంతలోనే శబ్దం ఎక్కువయి చెవులు గింగురుమనేలా మ్రోగింది. ఉలిక్కిపడి లేచాడు రవివర్మ. ట్రైను ఏదో బ్రిడ్జి మీదుగా చప్పుడు చేసుకొంటూ వెళుతోంది. తను నిద్రలో బ్యాండుమేళం అనుకున్నది బ్రిడ్జి చప్పుడన్నమాట. నవ్వుకున్నాడు రవివర్మ. చేయి తలక్రిందనుంచి తీసి రిస్ట్‌వాచీ చూశాడు. ఎనిమిదీ ఇరవై అయింది. అయితే ట్రైను అమృతసర్ దాటిపోయి వుంటుంది. బాగా నిద్రపోయాడు తను. బెర్తుమీదనుంచి తలవంచి కిటికీలోంచి



# ఓవర్‌కోటు

'బాబు'

బయటకు చూశాడు. బయట మంచు బాగా కురుస్తోంది. క్రింద మేజర్ కులకర్ణి, మరో ముగ్గురూ ఇంకా పేకాడుతూనే వున్నారు. రాత్రంతా ఆడుతూనే ఉన్నారు కాబోలు.

తన సీటులో ఎవరో అమ్మాయి కూర్చుని ఉండటం గమనించాడు రవివర్మ. ఒకసారి గట్టిగా ఆవులించి, లేచి కూర్చుని తలక్రింద పెట్టుకొన్న ఓవర్‌కోటు తీసి భుజాల నిండా కప్పుకుని క్రిందకు దిగాడు. టాయిలెట్‌కు వెళ్ళి ముఖం కడుక్కొని మళ్ళీ బెర్తు వద్దకు వచ్చి తన సీటో కూర్చున్న యువతివైపు చూశాడు. ఇరవై

ఉచితము ! ఉచితము !

తెల్ల మచ్చలు

అన్నిరకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మాన్పును. త్వరలోనే చర్మము మామూలు రంగు పొందును. ప్రచార నిమిత్తము ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి.

వివరాలు :

BHARAT AYURVEDASHRAM (M)
Post Katri Sarai (Gaya)

డా॥ పి.వి.కె.రావ్, B.A., సెక్స్‌స్పెషలిస్ట్



వైద్యవిద్వాన్ – వైద్యాచార్య, హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగముచిన్నదగుట, శీఘ్రస్కలనము-శుక్లనష్టము. సుఖ రోగములకు మానసిక వ్యాధులకు ఆయుర్వేద చికిత్స. పోస్టుద్వారా కూడా చికిత్స గలదు.

రావూస్ క్లినిక్

టి. బి. రోడ్, తెనాలి, ఫోన్ : 700


SUVARNA

కాలానికి నిలుస్తుంది....?
.... అందంగా!

రాలీ - ఫాన్

Rallifan
stands the test of time-beautifully

DELITE



మెయిన్ డీలరు : సోనోవిజన్

ఏలూరురోడ్డు, విజయవాడ_2.

అయిదేళ్ళు మించి వుండవు ఆమెకి బ్లూ బెల్‌బాటమ్ మీద లైట్ ఎల్లో షర్టు వేసుకుంది. చేతులకు గ్లోవ్స్ వున్నాయి. చెవుల చుట్టూ మఫ్లర్ చుట్టుకొంది. సహజంగానే ఫెయిర్ కాంప్లెక్షన్ కాబోలు, చలికి ఆమె ముఖం మరింత ఎర్రగా అయిపోయింది.

తనవంకే చూస్తున్న రవివర్మను చూసి ఆమె ఇబ్బందిగా లేచి నిలబడింది. "ఫరవాలేదు కూర్చోండి" అన్నాడు రవివర్మ ఆంగ్లంలో. ఆమె ఎదురుగా వున్న సీటులో కూర్చుని పేకాడుతున్న వ్యక్తి ఆమె నిలబడడం చూసి "ఈ సీటు మీదా?"అని అడిగాడు.

అవునన్నట్లుగా తల ఊపింది ఆమె "అయితే కూర్చోండి" అని అతను లేచి మరో సీటులో కూర్చున్నాడు. ఆమె తన సీటులో కూర్చుంది. ఆమె ఎదురుగా తన సీటులో కూర్చున్నాడు రవి.

ఆమె చేతులకు ఉన్న గ్లోవ్స్ తీసేసి చలిగాలి రాకుండా విండో గ్లాస్ పేన్ దింపడానికి ప్రయత్నించ సాగింది. అవి చలికి కాబోలు బిగుసుకుపోయి ఎంత లాగినా రావటం లేదు.

"లెట్ మీ హెల్ప్‌యూ" అంటూ రవి వంగి విండో పేన్ దింపాడు.

"థ్యాంక్యూ" అన్నది ఆమె.

"ఎక్కడిదాకా వెళుతున్నారు?" అడిగాడు రవి.

"లూఢియానా. మీరో?" ఆంగ్లంలోనే సాగుతోంది సంభాషణ.

"నేను డెహ్రాడూన్ వెళ్ళాలి. ఐయామ్ రవివర్మ. వర్కింగ్ యాజ్ మెడికల్ ఆఫీసర్ ఎట్ డెహ్రాడూన్" తనను తాను పరిచయం చేసుకున్నాడు రవి.

"ఐయామ్ సుష్మా. డూయింగ్ ఎమ్. ఎ. ఎట్ ఢిల్లీ"

"అఛ్ఛా! లూఢియానా మీసొంత ఊరా?"

"కాదు మా సొంతఊరు అమృతసర్. ప్రస్తుతం మా యూనివర్శిటీకి సెలవులు. కనుక లూఢియానాలో మా సిస్టర్ ఇంటికి వెళుతున్నాను."

"ఐసీ."


"మీరు.. మిలిటరీ డాక్టరా?"

"అయిదేళ్ళ క్రితం. కాని ప్రస్తుతం మామూలు డాక్టర్‌నే."

"మిలిటరీ వాళ్ళంటే మా నాన్నగారికి చాలా ఇష్టం. నువ్వే మగపిల్లవాడివయితే ఎయిర్‌ఫోర్స్‌లో జాయిన్ చేసేవాణ్ణి అంటుంటారు నాతో ఎప్పుడూ."

"ఇప్పుడు మటుకు ఏమయింది. జాయినయిపొండి."

"కాని నాకు మటుకు యుద్ధాలంటే చచ్చేంత భయం."



# అనంతపురంలో గాడిదలు

జంటగా రెండు గాడిదలు.
గంటలకొద్దీ ధ్యానంలో నిలుస్తాయి.
ఎప్పుడూ కలిసే వున్నా
ఎదురుబదురుగా నిల్చోవు.
ఒకటీ దిక్కుకీ.
ఒకటా దిక్కుకీ.
"నువు తూర్పుకేసి చూడు.
నేను పశ్చిమానికి చూస్తుంటా;
ఎట్నించి జ్ఞానోదయమౌతుందో
ఎవరు చెప్పగలరు?"

ఉన్నట్టుండి,
ఓండ్రపెడుతూ ఓ గాడిద
గుండ్రంగా పరుగులెత్తి
ఒకటి రెండు చుట్లు తిరిగి
మొదటి చోటికే చేరుతుంది.

రెండో గాడిద చలించదు.
ఏమైందని కూడా అడగదు.
తూర్పున తప్ప
జ్ఞానోదయం కాదని
దానికి తెలుసు.

— ఇస్మాయిల్

"పోనీ ఎయిర్‌ఫోర్స్‌లో కాకపోతే ఎయిర్ ఇండియాలో ఎయిర్ హోస్టెస్‌గా జాయినయిపొండి. సరిగ్గా సరిపోతారు" ఆమె కళ్ళు అతన్ని చురుగ్గా చూశాయి. బుగ్గలు మరింత ఎర్రగా అయిపోయాయి. అది కోపమో, సిగ్గో అర్థంకాలేదు రవికి.

"ఎం. ఎ. లో మీ సబ్జక్ట్?" — మాట మారుస్తూ అడిగాడు.

"సోషియాలజీ"

"ఓ" చిన్నగా నవ్వాడు అతను.

"ఏం? నవ్వుతున్నారు"

"అబ్బే, ఏం లేదు. ఢిల్లీ అమ్మాయిలు ఇంత భయస్తులుగా ఎప్పుడు మారిపోయారా అని ఆలోచిస్తున్నాను. సిటీలో వుంటున్నారు, ఎం. ఎ. చదువుతున్నారు. కాని మీ సీట్లో ఎవరో కూర్చుంటే "ఎవ్



ఋషులు మాట్లాడరు. నిపుణులు మాట్లాడతారు. కాని మూర్ఖులు వాదిస్తారు.

—జర్మన్ సూక్తి

* * *

దేశం నాకేం చేస్తుందని ప్రశ్నించక, నేను దేశానికి ఏమి చేయగలనని ప్రశ్నించుకో.

—జాన్. ఎఫ్. కెనడీ.

* * *

ఉత్తమ గుణాలతో జనించినవాడనడానికి నిదర్శనం అసూయ లేనివాడుగా పుట్టడమే.

—రోష్ ఫాకాల్డ్

* * *

ఆవేశపరులకు బ్రతుకొక ట్రాజెడీ, ఆలోచించేవారికది ఒక కామెడీ

—హోరీస్ వాల్‌పోల్

* * *

ఉన్నత మనస్కుడు ఒకర్ని అవమానించడు. అవమానాన్ని సహించడు.

—హోమ్

నేకరణ : జి. కాశీవిశ్వనాథ్

మిస్టర్! అది నా సీటు" అని చెప్పలేక పోయారు."

ఆమె బుగ్గలు మళ్ళీ ఎర్రగా అయిపోయాయి.

"చెప్పలేక కాదు. వాళ్ళు కార్డ్స్ ఆడుకుంటున్నారు కదా డిస్టర్బ్ చెయ్యటమెందుకని."

ఆమె బుంగమూతి చూసేసరికి నవ్వు వచ్చింది రవివర్మకు. ట్రైను ఏదో పట్టణం పొలిమేరల్లో ప్రవేశించింది. పేకాడుతున్న వాళ్ళు ఆట కట్టిపెట్టి సామాన్లు సర్దుకోసాగారు. మేజర్ కులకర్ణి జేబులోంచి సిగరెట్ పాకెట్ తీస్తూ "జలంధర్ వచ్చేసినట్లుందే" అన్నాడు రవివర్మవైపు తిరిగి. అవునన్నట్లుగా తల వూపాడు రవివర్మ. మేజర్ ఒక సిగరెట్ తను తీసుకుని రవి వర్మకు ఆఫర్ చేశాడు. రవివర్మ సిగరెట్ తీసుకుంటూ "వుడ్‌యు మైండ్?" అని అడిగాడు సుష్మాను. "పరవాలేదు" అన్నది ఆమె.

మేజర్ వెలిగించిన లైటర్‌తో సిగరెట్ ముట్టించుకుని "దిస్ఈజ్ మైఫ్రెండ్ కులకర్ణి" అంటూ పరిచయం చేశాడు రవి వర్మ.

"మీరు కూడా డాక్టరా" అడిగిందామె

"నో నో, ఐయామ్ జస్ట్ ఎ మేజర్" అన్నాడు కులకర్ణి. ట్రైను జలంధర్ స్టేషన్‌లో ఆగింది. మేజర్ కాఫీ తాగడానికి క్రిందకు దిగాడు. పేపర్లు అమ్ముతున్న కుర్రవాణ్ణి ఆపుచేసి "టైమ్స్ ఆఫ్ ఇండియా" కొన్నాడు రవి.

ప్లాట్‌ఫారం చాలా కోలాహలంగా ఉంది.

ఎవరో ముగ్గురు వ్యక్తుల్ని రైల్వే పోలీసులు తీసుకుపోతున్నారు. ప్లాట్‌ఫారంమీద జనం అంతా వాళ్ళ వైపు వింతగా చూస్తున్నారు.

"టికెట్‌లెస్ ట్రావెలర్స్" అన్నాడు కులకర్ణి కిటికీలోంచి తొంగి చూస్తున్న రవి వర్మతో.

"చూడ్డానికి చదువుకున్న వాళ్ళలా వున్నారు. వాళ్ళకు అదేం ఖర్మ" అన్నది సుష్మా.

"ఈమధ్య మరీ ఎక్కువయిపోయింది" అన్నాడు కులకర్ణి.

"ఈ రోజుల్లో లైఫే ఒక టికెట్‌లెస్ ట్రావెల్ అయిపోయింది మేజర్" అన్నాడు రవివర్మ.

"మీకు ఫిలాసఫీకూడావచ్చునన్నమాట" నవ్వుతూ అంది సుష్మా.

"డాక్టర్‌ను కదా మృత్యువును మరీ దగ్గరగా చూసి చూసి వేదాంతం వంటపట్టేసినట్లుంది."

ట్రైను మళ్ళీ కదిలింది.

"మిలిటరీ డాక్టర్ అంటే యుద్ధం జరుగుతున్న సమయంలో యుద్ధ రంగంలో వుండాలా?" అడిగింది సుష్మా.

"మరి? సైనికులు దేశంకోసం శత్రువుతో పోరాడుతుంటే మేము వాళ్ళ ప్రాణాల కోసం మృత్యువుతో పోరాడుతుంటాము"

"యుద్ధరంగంలో ఎప్పుడైనా గాయపడిన శత్రు సైనికులు తటస్థపడ్డారనుకోండి. మరి వాళ్ళను మీరు ఆదుకుంటారా?"


"మేము అక్కడ నియమితమయినది మన సైనికులకు సహాయపడటానికి. అయితే డాక్టరుగా ఒక మానవుణ్ణి ఆదుకోవడంలో మాపై ఎటువంటి ఆంక్షలూ లేవు. యుద్ధఖైదీలుగాచిక్కి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవాళ్ళను మేముచూస్తుంటాం."

ఇంతకు ముందయితే యుద్ధ రంగంలో గాయపడినవారికి సహాయపడటానికి ఇంటర్నేషనల్ రెడ్‌క్రాస్ సొసైటీ డాక్టర్లు ఉండే


పుస్తక ప్రపంచం
మాస పత్రిక

తెలుగు సాహితీ ప్రపంచంలో
విశిష్టమైన పరిధిలో
సేవచేసిన
ఎమ్. శేషాచలం & కంపెనీ
ప్రచురణ సంస్థ నుంచి
కొత్త అందాలతో అందరికీ
అందుబాటులో వుండేందుకు
వెలువడుతోంది!
ఇందులో ప్రముఖ రచయిత్రి
వాసిరెడ్డి సీతాదేవి
తమ పాఠకాభిమానులకు
ప్రత్యేకంగా అందిస్తున్న సీరియల్,
తెలుగు కథకి గౌరవాన్ని తెచ్చిన,
తెస్తున్న ప్రముఖ రచయితల
ఆణిముత్యాల్లాంటి కథలు, కవితలు
కార్టూన్లూ, సాహితీ వ్యాసాలు కాక
మరిన్ని మీరు మెచ్చే శీర్షికలు
ప్రతి నెలా మిమ్మల్నలరిస్తాయి!
64 పేజీలు, డెమ్మీ సైజు
వెల: 1 రూపాయి

ఏజెన్సీ వివరాలకు:
మేనేజర్, పుస్తక ప్రపంచం
ఆంధ్రప్రదేశ్
బుక్ డిస్ట్రిబ్యూటర్స్
రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్ - 3




వారు. వాళ్ళు రెండువైపుల వాళ్ళకి సహాయ పడుతుంటారు. యుద్ధ సమయాల్లో వాళ్ళు చేసే సేవ నిజంగా అమూల్యమయినది."

"మీరు ఎప్పుడయినా శత్రు సైనికులకు సహాయం చేశారా?"

"లేదు. అవకాశంరాలేదు. కాని ఒకసారి శత్రు సైనికులకు ఖైదీగా చిక్కాను."

"నిజంగా? వాళ్ళు మిమ్మల్ని ఎలా చూశారు?"

"కాని. వాళ్ళ అధీనంలో వున్నప్పుడు నేను స్పృహలోలేను. గాయపడి అపస్మారక స్థితిలో వుండిపోయాను. అయినా ఆ విషయాలు ఇప్పుడు ఎందుకులెండి. ఇట్స్ ఎ క్లోజ్‌డ్ ఛాప్టర్. నేను ఇప్పుడు మిలిటరీ డాక్టర్‌నుకాను. ఒక మామూలు డాక్టర్‌ను మాత్రమే"

ఎవరో బిచ్చగాడు పంజాబీ పాటను గట్టిగా పాడుతూ కుంటుకుంటూ అక్కడకు వచ్చాడు. వాడికి చీలమండ దగ్గర నుంచి కుడికాలు లేదు. రవివర్మ చిల్లర కోసం ఓవర్‌కోటు జేబుల్లో వెదికాడు. తరువాత షర్ట్ జేబు కూడా వెదికాడు. కాని రూపాయినోట్లు బయటకు వచ్చాయి. వెంటనే ఒక రూపాయినోటు తీసి ఆ అవిటి వాడి చేతిలో పెట్టాడు. వాడు వంగి సలాములు పెడుతూ వెళ్ళిపోయాడు.

"మిలిటరీ వాళ్ళలోకూడా ఇంత దయార్ద్ర హృదయులుంటారనుకోలేదు, డాక్టర్." వెక్కిరిస్తున్నటుగా అంది సుష్మా.

"మిలిటరీ వాళ్ళుకూడా మనుషులే, మిస్! అయినా అ.టి వాళ్ళకు సహాయం చేయటానికి దయార్ద్రహృదయం అక్కరలేదు."

"అవిటి వాళ్ళన్నా, బిచ్చగాళ్ళన్నా నాకెందుకో ఎలర్జీ" అన్నదామె.

ఉలిక్కిపడ్డాడు రవివర్మ.

"అంటే.... అసహ్యమా?"

"కాదు. అదో విధమయిన భయం. చిన్నప్పటినుంచీ అంతే నేను".

"కాని వాళ్ళకు కావలసింది మీ భయం కాదు. మీ సానుభూతి"

రవివర్మ ముఖం గంభీరంగా మారిపోయింది.

రెండు నిముషాలు మౌనంగావుండి హఠాత్తుగా అడిగాడు.

"నేను ఆ అవిటివాడికి ఒక రూపాయి ఎందుకు ఇచ్చానో ఊహించగలరా?"

"మీ మనసులో ఏముందో ఊహించటానికి నేను సైకాలజీ స్టూడెంట్‌ను కాదు కదా!"

"సో సీ. నన్నే సైకాలజీ స్టూడెంట్ అనుకోండి. ఓ అమ్మాయి ఎదురుగా కూర్చున్న మరో అబ్బాయి దానకర్ణుడిలా బిచ్చగాడికి ఒక రూపాయి ఇచ్చేస్తుంటే నేనేమనుకొనేవాణ్ణో తెలుసా? ఆ అందమైన అమ్మాయిని ఆకర్షించడానికి ఈ అమాయకుడు పడేపాట్లు అనుకొని నవ్వుకొనేవాణ్ణి" కొంటెగా ఆమెను చూస్తూ అన్నాడు రవి.

ఆమె గలగల నవ్వి "మీరు భలేగా మాట్లాడతారండీ" అన్నది.

"భలేగా కాదు, అతిగా అంటే సరిపోతుంది. ఏమ్ ఐ కరెక్ట్?"

"అయితే ఇప్పుడు నన్ను మీరు చెప్పినట్లుగా అనుకోమంటారా" ఆమె కూడా కొంటెగా అడిగింది.

"భయపడకండి. నా కలాంటి ఆశలేం లేవు. ఐ యామ్ ఏన్ ఓల్డ్‌మాన్ ఆఫ్ థర్టీ ఫైవ్ ఇయర్స్."

"మీకు పెళ్ళయిందా?"

అనుకోకుండా ఎదురయిన ఈ ప్రశ్నకు ముందు తెల్లబోయాడు రవి. అంతలోనే నవ్వుతూ-

"అదృష్టవశాత్తూ ఇంకా కాలేదు" అన్నాడు.

సుష్మా, రవి కూర్చున్న సీట్లకు ప్రక్కగా కిటికి దగ్గర ఉన్న సీట్లలో ఒక దంపతుల జంట కూర్చున్నారు.

వాళ్ళ బాబుకాబోలు అయిదేళ్ళవాడు. బయటకు చూస్తానని. విండోగ్లాసు పైకెత్తమని గొడవచేస్తున్నాడు చలిగాలి తగులుతుంది వద్దని నచ్చచెబుతున్నా వినకుండా గొడవ పెడుతుంటే తల్లి వాడిని కసిరి కొట్టింది. వెంటనే వాడు గట్టిగా ఏడవటం మొదలుపెట్టాడు.

"ఆ బాబును చూస్తుంటే మా నెవ్యూ.


## వివేకవంతులకు మానసిక వ్యాయామం

ఎంట్రీ ఫీజు లేదు

ఉదాహరణకు మొత్తం 30

మీరు తప్పక ఒక బహుమతి గెలుపొందగలరు.
షుమారు 1000 బహుమతులు పంచిపెట్టబడును.

| | | |
|---|---|---|
| 7 | 12 | 11 |
| 14 | 10 | 6 |
| 9 | 8 | 13 |

(1) కొత్త మోడలు రాజ్‌దూత్ మోటార్ సైకిల్ లేక టెలివిజన్, 2వ బహుమతి (2)గ్యారంటీడ్ ఎక్కువ మీడియం వరల్డ్ సౌండ్ మార్షల్ ట్రాన్సిస్టర్ ధర రు. 260/- మాత్రమే. 3వ బహుమతి (3) అఖిలభారత హెవీ డ్యూటీ ట్రాన్సిస్టర్ ధర రు. 185/- బహుమతులు సగం ధరపై ఇవ్వబడును. ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది.

| | | |
|---|---|---|
| | 13 | |
| | 11 | |
| | 9 | |

ఖాళీలలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడి నిలువుగా, అడ్డముగా, అయిమూలగా ఎటుకూడిగా మొత్తం 33 వచ్చునట్లు నింపండి. బహుమతి గెలిచినవారు పోస్టేజి, ప్యాకింగ్ & లైసెన్సు ఫీజు చెల్లించాలి. ఫలితంకొరకు 40 పైసల స్టాంపులతో ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో పంపండి.

ఆఖరి క్లోజింగ్ తేదీ : 30-4-78

RADIO SYNDICATE, G.N. Street, Gandhi Nagar, Delhi-31.

అంటే మా అక్కయ్య కొడుకు జ్ఞాపకం వస్తున్నాడు. ఒకసారి వాడితో ట్రావెల్ చేశాను నేను. అప్పుడు నన్నిలాగే కిటికీ దగ్గరే కూర్చుంటానని ఏడిపించుకు తిన్నాడు."

"అయితే ఇప్పుడా బాబు వాళ్ళను ఏడి పిస్తున్నా డంటారా?"

"సరి?"

"వాళ్ళే ఆ బాబును ఏడిపిస్తున్నారేమో అనిపిస్తోంది నాకు. ఓ నిముషం బయటికి చూడనిస్తే చలికి వుండలేక వాడే వూరు కుంటాడు కదా!"

"బయట ఎంత చల్లగా వుందో తెలుసా? మీకేం వెచ్చగా కోటు కప్పుకొని హాయిగా కబుర్లు చెబుతున్నారు. అలా ఊరికే సమ ర్థించే బదులు ఓవర్‌కోటు తీసి ఆ పిల్లవాడి కివ్వకూడదూ? వాడి కోరికా తీరుతుంది. చలిగాలీ తగలదు."

ఒక్క క్షణం ఆమె కళ్ళలోకి నిశితంగా చూశాడు రవివర్మ.

"ఈ ఓవర్‌కోటు విషయంలో మటుకు నేను చాలా స్వార్థపరుణ్ణి సుష్మా."

ట్రైను ఏదో స్టేషన్‌లో ఆగకుండా వెళ్ళిపోతోంది. రవివర్మ పేపరు చదవ టంలో మునిగిపోయాడు. సుష్మా తన హేండ్‌బాగ్‌లో నుంచి ఎరిక్ సెగాల్ "లవ్ స్టోరీ" తీసి చదువుకోసాగింది. పది నిము షాలు గడిచాయి. రవివర్మ తనలోతనే నవ్వు కొంటూ పేజీ త్రిప్పసాగాడు. అది గమ నించిన ఆమె.

"మీలో మీరే నవ్వుకుంటున్నారేమిటి?" అని అడిగింది.

"ఈ వ్యాసం చూడండి 'మద్యనిషేధం అమలుజరపాలని స్త్రీలు దేశవ్యాప్తంగా ఊరేగింపులు జరుపుతున్నారట. కాని మద్యనిషేధం అమలుజరిపితే స్త్రీలకే నష్టం. త్రాగుడు అనేది ఒకటి వుండటం మూలాన పురుషుడు స్త్రీని ఈ మాత్రమైన బ్రతక నిస్తున్నాడు. ఇక అదికూడా నిషేధిస్తే స్త్రీల పని గోవిందా', అని ఈ వ్యాసంలో వుంది. అది చదువుతుంటే నవ్వొచ్చింది నాకు"

"స్త్రీ పూర్తిగా పురుషుడిపైనే ఆధారపడి వుందని ఆ వ్యాసకర్త అభిప్రాయం కాబోలు."

"కాని విచిత్రం ఏమిటంటే ఈ వ్యాసం వ్రాసిందికూడా స్త్రీయే!"

నవ్వింది సుష్మా.

"విమెన్స్ లిబ్ మూవ్‌మెంట్ గురించి మీ అభిప్రాయం ఏమిటి?"

"అది ఇప్పటిదాకా కేవలం లిబ్ మూవ్ మెంట్ అంటే మాటలలోనే ఉండిపోయిం దని నా అభిప్రాయం.

"అసలు స్త్రీలుసాధించదలిచింది ఏమిటో స్త్రీలకు తెలుసంటారా?"

"ఎందుకలా అనుకుంటున్నారు?"

"సమాన హక్కులు అంటే అర్థం ఎంతమంది స్త్రీలకు తెలుసునంటారు? చాలా మంది స్త్రీలు ఈ సమానత్వం పేరిట చేస్తున్నదేమిటి. గుడ్డిగా పురుషులను అను కరించటం తప్ప? నేనేదో మిమ్మల్ని విమ ర్శిస్తున్నాననుకోకండి. మోడర్న్ సొసైటీని దృష్టిలో ఉంచుకొని చెబుతున్నాను. మగ వాళ్ళలా దుస్తులు ధరించడం. జుట్టు కత్తి రించుకోవడం - సమానత్వం అంటే ఇదే నంటారా?"

"మీరు తప్పుగా ఆలోచిస్తున్నారు. ఈ రోజుల్లో పురుషులు చేసే ఎన్నో పనులను స్త్రీలుకూడా చేపట్టటంవలన సౌకర్యంకోసం పురుషుల్లా దుస్తులు ధరించాల్సి వస్తుంది."


"వృత్తి రీత్యా వేషంలో మార్పు చేసు కొనే వాళ్ళను గురించి చెప్పడం లేదు నేను. అటువంటి వాళ్ళను వేళ్ళమీద లెక్క పెట్ట వచ్చు మోడర్న్‌గా వుండాలనే పిచ్చికొద్దీ గుడ్డిగా మగవాళ్ళను అనుకరించేవాళ్ళు ఎంతోమంది వున్నారు. కాని ఇలా చేయటం మీద పురుషుని హృదయంలో స్త్రీ పట్ల వుండే ప్రత్యేకతను కోల్పోతున్నారని వారు ఎందుకు గ్రహించరు? అసలు పురు షుణ్ణి అనుకరించడం అనేది అతని ఆధి క్యతను నిరూపించడమే అవుతుందిగాని సమానత్వాన్ని సాధించడం ఎలా అవు తుంది మీరే చెప్పండి?"

"ఓ. కె. బాబా! నేనేదో సరదాగా అడి


కన్స్యూమర్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా
సర్వే రిపోర్టు ద్వారా వెల్లడయింది:
కేవలం మూలికలు పళ్ళను
పంటి జబ్బుల నుండి కాపాడును.
ఒక్క నీమ్
టూత్‌పేస్ట్‌కి
మాత్రం నీమ్ (వేప) యొక్క
మూలికల, ఔషధ
లక్షణాలున్నాయి

ఈ సర్వేకి సంబంధించిన కొంత మంది దంత చికిత్సదారుల అభిప్రాయంలో పేరొందిన టూత్‌పేస్ట్‌లు కేవలం పళ్ళను స్వచ్ఛంగా చేస్తాయి. కాని చిగుళ్ళ. పళ్ళరోగాలను అరికట్ట లేవు. ఎందుకనగా వాటిలో మూలికల లక్షణాలు ఉండవు. ఈ సర్వేలో చెప్పబడిన దేమంటే, నీమ్ [వేప] గింజల నూనె నుండి చేయబడిన నీమ్ టూత్‌పేస్ట్ దాని మూలికల ఔషధ లక్షణాల వల్ల నోటియొక్క దుర్గంధం పోగొట్టి, పళ్ళ, చిగుళ్ళను సురక్షితంగా ఉంచును.

కోరిన వారికి వివరాలు పంపబడును




IDL/MGN/1 Tel

పళ్ళను,
చిగుళ్ళను
సురక్షితంగా
ఉంచేందుకు అమోఘమైన
టూత్‌పేస్ట్—నీమ్

కలకత్తా కెమికల్ వారి ఉత్పాదన

గాను. మీరంత ఆవేశపడకండి " అన్నది సుష్మా నవ్వుతూ.

"ఇది ఆవేశంకాదు మిస్! ఒక పురుషుని ఆవేదన " అన్నాడు రవివర్మ నాటకంలో డైలాగు చెపుతున్నట్లుగా.

"మీరా పుస్తకాన్ని ఇంతవరకూ చదవలేదా?" అడిగాడు రవివర్మ ఆమె చేతిలోని "లవ్ స్టోరీ" ని చూపిస్తూ.

"చదివాను ఒకసారి. మూవీ కూడా చూశాను. మీరు చదివారా?"

"చాలాకాలం క్రితం చదివాను "

"ఎన్నిసార్లు చదివినా బాగుంటుంది కదా!"

"ఆ రచనాశైలి అటువంటిది. ఎంతో మంది చెప్పిన కథనే ఎవరూ చెప్పనట్లుగా చెప్పగలిగాడు రచయిత. అందుకే ఎన్నిసార్లు చ ది వి నా మళ్ళీ మళ్ళీ చదవాలనిపిస్తుంది."

ట్రైను గట్టిగా కూతపెడుతూ లూధియానాలో ప్రవేశించింది.

"అరె! అప్పుడే లూధియానా వచ్చేసిందే!" అన్నది సుష్మా నొచ్చుకుంటున్నట్లుగా.

"ఎవరి గమ్యస్థానంలో వారు దిగిపోక తప్పదు."

"ఓహో! ఈ సత్యాన్ని ఇప్పుడే కనిపెట్టారా మీరు?"

"నేను అప్పుడప్పుడూ సత్యమే పలుకుతుంటాను."

ఇద్దరు నవ్వుకున్నారు.

"మీ కంపెనీలో అసలు స మ య మే తెలియలేదు. చాలా చక్కగా మాట్లాడుతారు మీరు."

"మెనీమెనీ థ్యాంక్స్ ఫర్ యువర్ కైండ్ కాంప్లిమెంట్స్....మీరు ఇక్కడ దిగిపోవటం మీ అదృష్టం - లేకపోతే."

"లేకపోతే?"

"లేకపోతే నేనిలాగే మాట్లాడుతూనే వుండేవాణ్ణి. అప్పుడు మీ కాంప్లిమెంటు కాస్తా కంప్లెయింటుగా మారి వుండేది."

గలగల నవ్వింది ఆమె.

"నేను కూడా మీకో కాంప్లిమెంటు ఇచ్చేసి బా కీ తీర్చేసుకుందామనుకుంటున్నాను"

"ఏమిటో అది?"

"మీరు చాలా బాగా నవ్వుతారు."

"బాగా అంటే....ఎలా?"

"అంటే.... అ ం టే....మళ్ళీ మళ్ళీ చూడాలనిపించేలా."

"థ్యాంక్యూవెరీమచ్. కాని నేను మటుకు మీ కాంప్లిమెంటును కంప్లయింటుగా మార్చలేను."

ఆమె లేచి పైనున్న బ్యాగ్ తీసుకుంటూ "మీ అడ్రస్ ఇవ్వకూడదా. నాకు" అన్నది.

"ఈ పరిచయాన్ని పొడిగించి దాని ఛార్మ్ పోగొట్టకండి సుష్మా! ఈ స్నేహాన్ని ఇలాగే వుండిపోనివ్వండి" అన్నాడు రవివర్మ కిటికీలోంచి బయటకు చూస్తూ.

"యు ఆర్ రియల్లీ ఎస్ట్రేంజ్ మాన్!" అన్నది సుష్మా మెరిసే కళ్ళతో అతని వైపు చూస్తూ.

ట్రైన్ స్టేషన్‌లో ఆగింది.

"పదండి" అంటూ లేచి ఆమెతో ప్లాట్ ఫారం మీదకు దిగాడు రవివర్మ.

బయట చాలా చల్లగా వుంది. కంపార్ట్‌మెంట్‌లోని వెచ్చని వాతావరణం లోంచి బయటికి రావటంవల్లనేమో చలికి ఆమె వణికిపోసాగింది.

"ఇంత చలిలో కనీసం స్వెట్టర్ అయినా లేకుండా ఎలా బయలుదేరారు" అన్నాడు రవివర్మ వణికిపోతున్న ఆమెను చూస్తూ.

"అనుకోకుండా బయలుదేరాను"

"మిమ్మల్ని రిసీవ్ చేసుకోవడానికి ఎవరైనా వస్తారా?"

"ఉహుఁ! చెప్పానుకదా, నాది సర్‌ప్రైజ్ విజిట్ అని."

"మీరు వెళ్ళండి.చలిగా ఉందికదా. ఎంతసేపు నిలబడుతారు?"

"పరవాలేదు, మీకు ఫేర్‌వెల్ చెబుతాను. అదీగాక ఇప్పుడు బయటికి వెళితే చాలా రష్‌గా వుంటుంది."

అన్నదేగాని ఆమె చలికి మరింత వణికిపోసాగింది.

ఆమె వంక ఓ నిముషం తదేకంగా చూశాడు రవివర్మ.

"మన స్నేహానికి గుర్తుగా మీకో కానుక ఇద్దామనుకుంటున్నాను. కాదనకూడదు" అన్నాడు హఠాత్తుగా.

"కానుకా?!" అన్నదామె ఆశ్చర్యంగా.

"ఇందాక అన్నానుకదా నే ను స్వార్థపరుణ్ణని. అయితే నా స్వార్థాన్ని మీ కోసం త్యాగం చేస్తున్నాను" అంటూ ఓవర్‌కోటు తీసి కుడి చేతితో ఆమెకు అందించాడు రవివర్మ.

ఖిన్నురాలయి ని ల బ డి పో యి ం ది సుష్మా. రవివర్మ ఎడమచేయి స్థానంలో అతని చొక్కా చేయి వదులుగా వేలాడుతోంది.

"ఈ అవిటివాడు ఇస్తున్న కానుక కాదనకు సుష్మా." ఓవర్‌కోటును ఆమె భుజాలమీదుగా కప్పాడు రవివర్మ.

"మీరు. మీకు....ఇది........ఎలా జరిగింది" ఆమె పెదవులు మరింత వణికిపోసాగాయి.

"యుద్ధ రంగంలో గాయపడి గిలగిలా కొట్టుకుంటున్న సాటి దేశస్థుడికి సహాయం చేద్దామని దగ్గరకు వెళ్తుంటే శత్రు సైనికుడనుకొని గ్రుడ్డిగా నాపై తుపాకీతో పేల్చాడు. ఫలితం, ఎన్నో శరీరాలనుంచి తుపాకి గుళ్ళను తీసివేసిన ఈ చేయి చివరకు తుపాకి గుళ్ళకు గురిఅయి తీసివేయబడింది. ఇప్పుడు చెప్పు సుష్మా. ఈ అవిటివాణ్ణి చూస్తుంటే నీకు భ య ం వేస్తుందా? అసహ్యంగా వుందా?"

నోటమాట లేకుండా నిలబడిపోయింది సుష్మా.

"నా చేయి పోయినందుకు నేనెప్పుడూ బాధపడలేదు. దేశానికి ఈ మాత్రం సేవ చేసినందుకు గ ర్వ ప డ్డా ను. కాని మొట్టమొదటి సారిగా నాకంటె ఎంతో చిన్నదానివయినా నీతో అవిటివాణ్ణని చెప్పుకోడానికి సిగ్గుపడ్డాను. కాని చివరకు నేనే గెలిచాను సుష్మా - నేనే గెలిచాను. ఈ అవిటివాణ్ణే గుర్తుంచుకొంటావో ఎప్పుడూ నవ్వుతూ నవ్వించే డాక్టర్ రవివర్మనే గుర్తుంచుకుంటావో నీ ఇష్టం."

గార్డు ఈలవేశాడు.

"వస్తాను సుష్మా."

"కాని. మీకు దీని....దీని అవసరం...."

"ఫరవాలేదు సుష్మా. బయట చాలా చలిగావుంది. నీకు టాక్సీలుకూడా దొరకకపోవచ్చు. దాని అవసరం నీకు చాలా వుంటుంది. మన స్నేహానికి గుర్తుగా వుంచుకో."

అతను వెళ్ళి తన సీటులో కూర్చున్నాడు. ట్రైను మెల్లగా కదిలింది. అతను కుడిచేయి బయటకు పెట్టి ఊపాడు. అంతవరకు బొమ్మలా నిలబడిపోయిన సుష్మా పరిగెత్తుకుంటూ వెళ్ళి అతనిచేయి అందుకొని ఒకసారి గట్టిగా నొక్కి వదిలేసింది. తడితడిగా మెరుస్తున్న ఆమె కళ్ళనుచూసి ఆశ్చర్యపోయాడు రవి. ఆమె కనుమరుగయ్యేదాకా చేయిఊపుతూ ఉండిపోయాడు. స్టేషన్ దాటి వచ్చేసింది ట్రైను. ★

